శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## కావలిలో ఫ్లెక్సీల ధ్వంసం మళ్లీ మొదలైంది !



**కావలి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త** కావలి పట్టణంలో ఫ్లెక్సీలు ధ్వంసం చేసి సవాళ్లు చేసుకునే సంస్కృతి మళ్లీ మొదలైంది. ఒక్కసారిగా టిడిపికి చెందిన భారీ ఫ్లెక్స్‌లు చించివేయడంతో గందరగోళం వాతావరణం ఏర్పడింది. మంగళవారం రాత్రి కావలి పట్టణ పాతవూరు ప్రాంతంలో తెలుగుదేశం పార్టీకి చెందిన ఏడు పెద్దపెద్ద ఫ్లెక్స్‌లు ధ్వంసం చేయడంతో టిడిపి నేతలు కావలి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును పురస్కరించుకున్న వన్‌టౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రాజేష్ పోలీస్ సిబ్బందితో ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఫ్లెక్స్‌లు ధ్వంసం చేసిన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. వైసిపి పార్టీకి చెందిన వేలమూరి హజరత్‌రెడ్డి, వాకా ఈశ్వరరెడ్డిలు ఏడు ఫ్లెక్స్‌లు ధ్వంసం చేశారని వన్‌టౌన్ సిఐ రాజేష్ తెలిపారు. వారిని అరెస్ట్ చేసి కేసును నమోదు చేయడం జరిగిందని తెలిపారు. పాతవూరు ప్రాంతంలో ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది.ఈ సందర్భంగా సిఐ మాట్లాడారు. ఎన్నికలను పరస్కరించుకుని ఆకతాయిల చర్యలకు పాల్పడి టెన్షన్ వాతావరణాన్ని కల్పించవద్దని హెచ్చరికలు చేశారు. ఫ్లెక్స్‌లు చించివేసి వివాదానికి దిగితే కఠిన చర్యలు గైకొనడం జరుగుతుందని ఆయన తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. సంఘటన ప్రదేశానికి టిడిపి కార్యకర్తలు తరలివెళ్లడంతో ఉద్రిక్తత వాతావరణం నెలకొనింది.

## ఓటర్ అన్లైన్ క్లెయిమ్స్ యుద్ధప్రాతిపదికన పూర్తి చేయండి



**నెల్లూరు కార్పొరేషన్,ఫిబ్రవరి28,ప్రభాతవార్త** అన్లైన్ నందు పెండింగ్ ఉన్నటువంటి చేర్పులు,సవరణలు,తొలగింపులు ఫార్స్మ్‌ను యుద్ధప్రాతిపదికన విచారించి,నివేదికలను ఉన్నతస్థాయి అధికారులకు నివేదించాలని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్,సిటీ నియోజకవర్గం-117 రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్ ఎన్నికల సూపర్ వైజర్లను ఆదేశించారు.నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో ఎన్నికల సూపర్ వైజర్లతో సమీక్షా సమావేశాన్ని బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్లైన్ ద్వారా అందుకున్న 6,7,8 ధరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి,క్షేత్రస్థాయిలో విచారించాలని ఆదేశించారు.సూపర్‌వైజర్ స్థాయిలో విచారణ పూర్తి చేసుకున్న దరఖాస్తులను ఏ.ఈ.ఆర్.ఓ స్థాయికి బదిలీ చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఏ.ఈ.ఆర్.ఓలు దేవికుమా రీ,వెంకట ేశ్వర్లు,సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## నగరంలో అనీల్ అన్న చేసిన అభివృద్ధి నన్ను గెలిపిస్తుంది



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త** నెల్లూరు నగరంలోని 42వ డివిజన్ మన్సూర్ నగర్ తదితర ప్రాంతాల్లో నగర నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఎండీ ఖలీల్ అహ్మద్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యర్తలతో కలిసి గడప గడపకు వెళ్లి ముఖ్యమంత్రి అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నామని, ఈ నేపథ్యంలో ప్రజల నుండి మంచి స్పందన లభిస్తోందని తెలిపారు. ప్రజలందరూ మాకు తోడుగా ఉన్నారని, అలాంటి ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు, నగర నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్‌కుమార్ చేసిన అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ షేక్ కరిముల్లా, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉలవపాడు డిగ్రీ కళాశాలలో ఘనంగా 44వ వార్షికోత్సవం



**ఉలవపాడు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త** ఉలవపాడు జీవీఎస్ ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 44వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.లక్ష్మీ సుధారాణి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో అతిథులుగా బిట్స్ విద్యాసంస్థల(సీఎస్‌పురం)అధినేత ఎం.శ్రీనివాసులు, డీసీఆర్‌ఎం విద్యా సంస్థల(ఇంకొల్లు) డైరక్టర్ సీహెచ్ శ్రీధరరావు, ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం ఫిజికల్ ఎడ్యుకేషన్ డిప్యూటీ డైరక్టర్ డాక్టర్ ఐ.దేవి వరప్రసాద్ హాజరయ్యారు. ప్రిన్సిపాల్ కళాశాల వార్షిక నివేదికను సమర్పించారు. ఎం.శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులందరూ ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఉన్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని మీ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. మరో అతిథి డీసీఆర్‌ఎం విద్యా సంస్థల డైరక్టర్ సీహెచ్ శ్రీధరరావు మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణ, నిరంతర కృషి, పట్టుదలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. తర్వాత దేవి వరప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు శారీరకంగా ఆరోగ్యంగా ఉంటేనే చదువుతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించగలరని, కావున ఆటలాడుతూ శారీరక దృఢత్వాన్ని పెంచుకోవాలని సూచించారు. తదుపరి వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. అతిథులను అధ్యాపకులు ఘనంగా సత్కరించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. జాతీయ గీతాలాపనతో కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

**నెల్లూరు క్రైమ్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త** రైలు ఢీ కొనడంతో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం తెల్లవారుజామున నెల్లూరు నగరంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. సుమారు 40 నుంచి 45 ఏళ్ళ మధ్య వయసు కలిగిన గుర్తు తెలియని వ్యక్తి నెల్లూరు సౌత్, వేదాయపాలెం రైల్వే స్టేషన్ల నడుమ కొండాయపాలెం గేట్ సమీపంలో గుర్తు తెలియని రైలు ఢీకొనడంతో గాయాలపాలై మృతి చెందారు. మృతుడు తెలుపు రంగుపై పసుపు రంగు గీతలు ఫుల్ హ్యాండ్స్ షర్ట్, నలుపు రంగు షార్ట్ ధరించి ఉన్నాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించి రైల్వే ఎస్సై ఎన్.హరిచందన కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## బ్యాంక్ రుణాలు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు,ఫిబ్రవరి28 ప్రభాతవార్త :** పొదుపు గ్రూపులు బ్యాంక్ ద్వారా వస్తున్న రుణాలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవడమే కాకుండా వారి ఆర్థికాభివృద్ధిని మరింత పెంపొదించుకోవాలని ఏరియా కోఆర్డినేటర్ లలిత అన్నారు. కోవూరులోని సంఘమిత్ర సమావేశ మందిరంలో బుధవారం పొదుపు గ్రూపుల ఈసీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్యాంకుల ద్వారా తీసుకున్న రికవరీ నూరుశాతం ఉండాలన్నారు. ముఖ్యంగా ఉన్నతి, స్త్రీనిధి తదితర పథకాల ద్వారి పొదుపు గ్రూపులు రుణాలు తీసుకుని వారి ఆర్థికాభివృద్ధిని మరింత పెంపొందించుకోవాలన్నారు. అదేవిధంగా అర్హత కలిగిన ఎస్సీ, ఎస్టీ గ్రూపులు ఉన్నతి రుణాలు తీసుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి గ్రామంలో ఉన్న మహిళలు తప్పనిసరిగా పొదుపు గ్రూపులో సభ్యులుగా ఉండేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఏపీఎం వెంకటస్వామి పొదుపు గ్రూపులకు పలు సూచనలు చేశారు. సంఘమిత్ర అధ్యక్షురాలు సుగుణమ్మ, కార్యదర్శి ధనమ్మ, సీసీలు రాము, సౌరీ, వసంత, పద్మ, తదితరులు ఉన్నారు.

## ఘనంగా సంకటహరణ చతుర్థీ



**కోవూరు,ఫిబ్రవరి28 ప్రభాతవార్త :** కోవూరులోని వీరాంజనేయ స్వామి దేవస్థాన ప్రాంగణంలో వెలసి ఉన్న శ్రీ వినాయక విగ్రహానికి బుధవారం మాఘమాస సంకటహరణ చతుర్థీ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అనంతరం పూజలో పాల్గొన్న భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, భక్తులు ఉన్నారు.

# మౌలిక సదుపాయాలకు పెద్దపీట





**నెల్లూరు కార్పొరేషన్,ఫిబ్రవరి28,ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లకు సంబంధించి మౌలిక సదుపాయాల కల్పనకే పెద్దపీటం వేశామని,ప్రణాళికాబద్ధంగా నిర్వహించేలా నూతన బడ్జెట్ రూపొందించామని నెల్లూరు కార్పొరేషన్ మేయర్ స్రవంతి పేర్కొన్నారు. నగరపాలక సంస్థ సర్వసభ్య బడ్జెట్ సమావేశాన్ని కార్పొరేషన్ కార్యాలయంలోని ఏపిజె అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించారు.మేయర్ స్రవంతి అధ్యక్షతన 2023-24 అర్థిక సంవత్సరం సవరించిన బడ్జెట్ అంచనాలు రూ.99.21కోట్ల రూపాయల ప్రారంభ నిల్వతో మొదలై స్వంత నిధులు,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల గ్రాంటులతో కలిపి రూ. 232.67కోట్లరూపాయల జమలుగా, రూ.219.02 కోట్ల రూపాయలు ఖర్చులుగా సవరణ చేశారు.అలాగే 2024-25 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన బడ్జెట్లో రూ.112.86కోట్ల రూపాయల ప్రారంభనిల్వగా,రూ.332.01కోట్ల రూపాయల జమలకుగాను మొత్తం రూ.437.01కోట్ల రూపాయల ఖర్చుగా ప్రతిపాదించి అమోదం తెలిపారు.ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నగరపాలక సంస్థ బడ్జెట్ కేటాయింపులు చేపట్టామని,సంక్షేమంతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధిని చూపేందుకు ప్రణాళి కాబద్ధంగా బడ్జెట్‌ను రూపొందించి ఆమోదించామని మేయర్ ప్రకటించారు.విభాగాల వారీగా రూపొందించిన బడ్జెట్లో కార్పొరేషన్ 54డివిజన్లకు సమాన ప్రాధాన్యం కల్పిస్తూ కేటాయింపులు జరిపామని, అందరికీ ఆమోదయోగ్యమూన బడ్జెట్‌ను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తామని మేయర్ వెల్లడించారు.ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ ఖలీల్ అహ్మద్,వివిధ డివిజన్ల కార్పొరేటర్లు,కో ఆప్షన్ సభ్యులు,కమిషనర్ వికాస్‌మర్మత్,నగరపాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## 3వ విడత రైతు భరోసా
## పీఎం కిసాన్,సున్నా వడ్డీ నిధుల విడుదల



**నెల్లూరు అర్బన్,ఫిబ్రవరి28,ప్రభాతవార్త** బుధవారం ఉదయం వైయస్సార్ రైతు భరోసా,పీఎం కిసాన్ 5వ ఏడాది మూడో విడత నిధులను, సున్నా వడ్డీ పంట రుణాల నిధులను తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుండి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విడుదల చేయగా,ఈ కార్యక్రమానికి వర్చువల్‌గా నెల్లూరు కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ హరినారాయణన్,జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌రెడ్డి,వ్యవసాయశాఖ అధికారులు,రైతులు పాల్గొన్నారు. జిల్లాలో 5వ ఏడాది 3వ విడత 2,20,749 మంది రైతన్నలకు రూ. 45.28కోట్లను, లక్షలోపు పంట రుణాలు పొంది సకాలంలో చెల్లించిన 17631మంది రైతన్నలకు సున్నా వడ్డీ నగదు,రూ.3.88కోట్లను అన్నదాతల బ్యాంకు ఖాతాలకు ముఖ్యమంత్రి జమచేశారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయసలహా మండలి చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్ బాబురెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ, అనుబంధ రంగాలకు అతి కీలకమైన పథకం రైతుభరోసా అని,వ్యవసాయ ఖర్చులకు పెట్టుబడిసాయంగా రైతులకు ఉపయోగపడేలా ప్రభుత్వం రైతుభరోసా పిఎం కాసాన్ నగదు అందజేస్తుందన్నారు.వ్యవసాయానికి మేలు జరిగేలా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి,వ్యవసాయశాఖ అధికారులు నర్సోజిరావు,శేషగిరి,శ్రీనివాసరావు,సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి పాలన



**సైదాపురం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త** రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ఎన్నో సంక్షేమ పథకాలు, పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ యాదవ్, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, తిరుపతి ఎంపీ గురుమూర్తి తెలిపారు. సైదాపురంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను బుధవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా రూ.1.55కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సిద్దలయ్య కోనలో రూ.20లక్షలతో నిర్మించిన సిమెంటు రోడ్లను వారు ప్రారంభించారు. అనంతరం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమీపంలో నవరత్నాలు పేదలందరికి ఇళ్లు కార్యక్రమంలో భాగంగా లబ్దిదారులకు ఇళ్ల స్థలం హక్కు పత్రాలను వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మన్నారపు రవికుమార్, మండల జేసీఎస్ కన్వీనర్ గుంటమడుగు శ్రీనివాసరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు వరదబండి ప్రభాకర్‌రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ అనురాధ, ఎంపీడీఓ సుధాకర్, ఉప సర్పంచ్ శివకుమార్ యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# మెట్టప్రాంతం సస్యశ్యామలానికి సోమశిల జలాలు



**మర్రిపాడు ,ఫిబ్రవరి28,ప్రభాతవార్త :** సోమశిల జలాలను హైలెవల్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మర్రిపాడు మండల ప్రజానీకానికి తాగు,సాగునీరు అందించి ప్రాంతాలను సస్యశ్యామం చేయడం ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి సంకల్పమని అది త్వరలోనే సాకారం కానుందని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మర్రిపాడు మండలం ఏపిలగుంట , చిలకపాడు గ్రామాల్లో విజయీభవ యాత్రను నిర్వహించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే మేకపాటికి స్థానిక నాయకులు,ప్రజాప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. అనంతరం దివంగత మహానేత డాక్టర్ వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ సోమశిల జలాలను నియోజకవర్గంలోని అనంతసాగరం, మర్రిపాడు మండలాలతోపాటు ఉదయగిరి నియోజకవర్గంలోని ఉదయగిరి, దుత్తలూరు, కలిగిరి ప్రాంతాలను కోనసీమను తలపించేలా బృహత్తర పథకాన్ని నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సంకల్పించారన్నారు. తన తండ్రి మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్‌రెడ్డి మెట్టఆం తాలను అభివృద్ధి చేయాలనే సంకల్పం ముఖ్యమంత్రి ద్వారా సాకారం కానుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగ వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన్పటి నుండి ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపారన్నారు. చిలకపాడు, ఏపిలగుంట గ్రామాల్లో సంక్షేమాభివృద్ధి కి 11.86కోట్లు సంక్షేమాభివృద్ధికి నిధులు విడుదల చేశారన్నారు. ఇందులో నేరుగా లబ్ధిదారుని ఖాతాకు 9.21కోట్లు అందజేశారన్నారు. నాన్‌డిబిటి ద్వారా గ్రామాల అభివృద్ధికి 2.65కోట్లు అందజేశారని, సిసిరోడ్లు, సైడ్ డ్రైన్‌ల నిర్మాణాలను చేపట్టారన్నారు. గత ఐదు సంవత్సరాల్లో ముఖ్యమంత్రి ప్రతి గ్రామానికి అందజేసిన సంక్షేమాన్ని తెలియజేస్తున్నామని అదే విధంగా రానున్న ఐదేళ్ళ కాలంలో గ్రామాల్లో అవసరమైన మౌళిక సదుపాయాలను కల్పించేందుకు ఇప్పటికే ప్రణాళికలను సిద్ధం చేసి గ్రామ నడిబొడ్డులోనే ఫ్లెక్సీ ఏర్పాటు చేస్తారన్నారు. కులమతాలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందజేస్తా మ న్నారు. ప్రజా సంక్షేమ పాలనకు పార్టీపాలనకు ప్రజలే వ్యత్యాసాన్ని గమనించాలని, స్రవతి గడప కు సంక్షేమం చేరాలంటే ముఖ్యమంత్రి జగన్మో హన్‌రెడ్డిని మళ్ళీ ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. ఏపిలగుంట గ్రామంలో నూతనంగా నిర్మిం చిన సిసిరోడ్లు, సైడు కాలువల నిర్మాణాలను ప్రారం భించారు. అనంతరం చిలకపాడుగ్రామంలో బల్‌మి ల్క్ సెంటర్ నిర్మాణం పూర్తికావడంతో దాన్ని కూడా ప్రారంభించారు. అనంతరం నూతనంగా నిర్మించ నున్న సిసిరోడ్ల నిర్మాణాలతోపాటు వాటర్‌ప్లాంట్‌కు శంఖుస్థాపన నిర్వహించారు. వైసిపి కన్వీనర్ బి.సు బ్బారెడ్డి, భీమవరం పిఎసిఎస్ చైర్మెన్ ఎ.మా ధవరెడ్డి, మాజీవైసిపి కన్వీనర్ జి.శ్రీని వాసులు నా యుడు, మండల జెసిఎస్‌కన్వీనర్ ఎస్.మోహ న్‌రెడ్డి, సర్పంచ్ ఎస్.రమాదేవి, వైసిపి సీనియర్ నాయకులు రామకృష్ణారెడ్డి, ఏపిలగుంట ఎం పిటిసి సభ్యులు ఎం.హజరత్‌రెడ్డి, సర్పంచ్ నారాయణ రెడ్డి,వైసిపినాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షల విదివిధానాలపై అవగాహన



దుత్తలూరు,ఫిబ్రవరి28,ప్రభాతవార్త దుత్తలూరు మండలంలోని నందిపాడు కస్తూర్బా బాలికల కళాశాల,దుత్తలూరులోని ఏపీ మోడల్ స్కూల్‌లో ఉదయగిరి సిఐ వేల్పుల గిరిబాబు,దుత్తలూరు ఎస్సై ఉమాశంకర్ పదో తరగతి పరీక్షలపై,సమాజంలో జరుగుతున్న నేరాల పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ గిరిబాబు మాట్లాడుతూ త్వరలో పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయని,పదో తరగతి చదివే ప్రతి విద్యార్థినీ విద్యార్థులు బాగా కష్టపడి చదివి,మీ గురువులకు,పాఠశాలకు మంచిపేరు తెస్తారని ఆశిస్తున్నాను.అదేవిధంగా ప్రస్తుత సమాజంలో యువత చాలా కీలకపాత్ర పోషించవలసి ఉందని,ఇప్పటి నుండే ఓ మంచి క్రమశిక్షణ కలిగిన విద్యార్థినిలుగా మెలగాలని తప్పుడు త్రోవలో వెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దని,మీ తల్లిదండ్రులు ఆశలను నెరవేర్చే వారుగా ఉండాలని,మీ పాఠశాలలో ఎవరైనా మీ పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తే వెంటనే మీ తల్లిదండ్రులకు,మీ ప్రధానోపాధ్యాయులకు తెలియజేయాలన్నారు.ముఖ్యంగా ఇప్పుడు కష్టపడి చదివితే రాబోయే రోజుల్లో ఒకమంచి స్థితికి మీరు ఎదుగుతారని,కాబట్టి మీరు ఏ విషయం కూడా భయపడకుండా ధైర్యంగా ఎదిరించగలిగితే మీకంటే ధైర్యవంతులు మరిఎవ్వరూ ఉండరని తెలిపారు.ఈ కార్యక్రమంలో దుత్తలూరు ఎస్సై ఉమాశంకర్,పాఠశాల ప్రాధానోపాధ్యాయులు,విద్యార్థినీ విద్యార్థులకు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో వసతులు పరిశీలన



**సైదాపురం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** మండలంలోని సెక్టార్ 20 పరిధిలో ఉన్న రామసాగరం, ఊటుకూరు, జోగిపల్లి, పెరుమాళ్ళపాడు గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సెక్టార్ అధికారి హైమావతి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన మౌలిక వసతులు పరిశీలించడం జరిగిందని ఆమె తెలిపారు. ఆమె వెంట హెడ్ కానిస్టేబుల్ ఏడుకొండలు, బీఎల్ఓలు యమున, ఉషారాణి తదితరులు ఉన్నారు.

## శాస్త్ర విజ్ఞానాన్ని పెంపొందించడమే జనవిజ్ఞాన వేదిక లక్ష్యం



**కావలి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** విద్యార్థులు, సామాన్య ప్రజానీకంలో శాస్త్ర విజ్ఞాన ప్రచారం, శాస్త్రీయ ఆలోచన దృక్పదాన్ని పెంపోందించడం, మూఢ విశ్వాసాలను, ఛాందస బావాలను అరికట్టడమే జనవిజ్ఞాన వేదిక లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తుందని డాక్టర్ ఆమంచి నళినిపద్మ, డాక్టర్ ఆనంద్‌లు తెలిపారు. కావలి రెడ్‌క్రాస్ భవనంలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో బుధవారం సైన్స్ దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. జెవివి గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ సర్ సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో డాక్టర్ నళిని పద్మ, డాక్టర్ ఆనంద్‌లు ముఖ్యఅతిధులుగా పాల్గొని మాట్లాడారు. గత 15 రోజుల నుండి జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని జనవిజ్ఞాన వేదిక వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం, సందేశాత్మక పోటీలు, నృత్యాలు, క్విజ్,వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించి సైన్స్ పట్ల విద్యార్థులకు మక్కువ పెంచామన్నారు. విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జెవివి అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి హరనాథ్, కోశాధికారి టి.సుబ్బరామశర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.కె.జిలానీబాషా, జిల్లా కార్యదర్శి వేములపాటి మాధవ, పాపిశెట్టి జానకిరాం, ఉపాధ్యక్షులు జి.కల్యాణి, కె.హరినారపరెడ్డి, సంయుక్త కార్యదర్శులు సి.హెచ్.శారద, ఎస్.కె.ఖాదర్‌బాషా, శ్రీకర్ల వెంకయ్య, కార్యవర్గ సభ్యులు ఎస్.స్వర్ణలత, సి.కల్లయ్య, ఎంవియన్ ప్రసాద్‌రావు, కె.జాన్, రమణ, తదితరులు పాల్గొన్నారు.

## కనుపూరులో బాబు ఘూరిటి కార్యక్రము

**వెంకటాచలం పిబ్రవరి 28 ప్రభాతవార్త :** మండల పరిదిలో కనుపూరు గ్రామంలో బాబు ఘూరిటి భవిష్యత్ గ్యారెంటి కార్యక్రములో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పాల్గోన్నారు.కనుపూరులో టిడిపి నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు.సోమిరెడ్డి మాట్లడుతూ రెండు నెలలు తర్వాత టిడిపి పార్టీ అదికారంలోకి రావడం ఖ్యాయం అన్నారు.వైసిపి అరచక పాలనతో విరక్తి చెందిన అనేక మంది శాసన సభ్యులు ఎమ్మెల్సీలు రాజ్య సభ సభ్యులు టిడిపి పార్టీలో చేరడంజరిగిందన్నారు. దాడులకు అక్రమ కేసులకు బయపడే ప్రశక్తే లేదన్నారు.అవనీతికి పాల్పడిన అదికారులపై మూల్య చెల్లించుకుంటామన్నారు.ఈకార్యక్రములో ఉప్పలపాటి దనుంజయ్య,వల్లూరు వంశీ,రాదాకృష్ణనాయడు,కోదండనాయడు, సతీష్ మండలంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## పిఎం కిసాన్ నగదు విడుదల

**అనంతసాగరం ,ఫిబ్రవరి28,ప్రభాతవార్త :** అనంతసాగరంలో పిఎం కిసాన్ పథకం కింద 16వ విడత నిధులు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని బుధవారం మండల వ్యవసాయాధికారి పి.శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి సున్నా వడ్డీ పంట రుణాలు పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా ఒక లక్ష రూపాయల లోపు పంట రుణం తీసుకొని సకాలంలో చెల్లించిన రైతు సోదరులకు ఖరీఫ్2022 , రబీ 2021-22 సీజన్లకు సంబంధించి వడ్డీ రాయితీ జమ చేశారన్నారు. సున్నా వడ్డీ పంట రుణాల కింద మండలంలో ఖరీఫ్ 2022 సీజన్‌కు 115మంది రైతులకు 278, 150 రూపాయలు వడ్డీ రాయిత విడుదల చేశారన్నారు. 2021-22 రబీ సీజన్‌కు 348మంది రైతులకు 754,723 రూపాయలు వడ్డీ రాయితీ విడుదల చేశారన్నారు. పిఎం కిసాన్ పథకం 16వ విడత నిధుల విడుదలలో అనంతసాగరం మండలంలోని 5789 మంది రైతులకు 2వేల రూపాయల వంతున 1,15, 78వేల రూపాయలు జమచేశారన్నారు. సున్నా వడ్డీ పంట రుణాలు అర్హుల జాబితా ఆర్‌బికెల్లో ప్రదర్శించారని, ఆయా గ్రామాల రైతులు సమీప రైతు భరోసాకేంద్రాల్లో సంప్రదించాలని ఆయన కోరారు.

## పల్స్‌పోలియోపై అవగాహన కార్యక్రమం



**ఉలవపాడు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** ఉలవపాడు మండలంలోని కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నంద మార్చి 3వ తేదీన జరుగు పల్స్ పోలియో కార్యక్రమంపై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మార్చి 3,4వ తేదీల్లో పల్స్ పోలియో కార్యక్రమం కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు 25 బూత్‌లుగా బస్టాండ్, రైల్వే స్టేషన్‌ల వద్ద పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించబడుతుందని అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేయాలని దీనికి సంబంధించి ఆరోగ్య కార్యకర్తలకు, ఆశా కార్యకర్తలకు, అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం డాక్టర్ కే.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు, ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్‌పేటలో ఘనంగా టైలర్స్ డే వేడుకలు



**అనుమసముద్రంపేట, ఫిబ్రవరి28, ప్రభాతవార్త :** ప్రపంచ టైలర్స్‌డే సందర్భంగా మండల కేంద్రమైన ఏఎస్‌పేటలో టైలర్స్ డే వేడుక లను ఘనంగా నిర్వహించారు. ముందుగా దర్గా మెయిన్ గేటు నుండి ర్యాలీగా టైలర్ల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేసుకు ం టూ నగారాఖానా వద్దకు చేరుకున్నారు. అక్కడ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా టైలర్స్ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ ప్రపంచానికి నాగరికత నేర్పించిన వ్యక్తులు టైలర్ లని ఈరోజు వ్యక్తి అందాన్ని నిర్దేశించే విధంగా టైలర్ లు కుట్టే దుస్తుల్లో ఉందని కానీ ప్రస్తుతం మోడ్రన్ దుస్తుల మోజులో పడి టైలర్ వృత్తి కష్టంగా మారిందన్నారు. ప్ర తి ఒక్కరూ టైలర్స్‌కు ఉపయోగపడే విధంగా దుస్తులను కుట్టించుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టైలర్లు షేక్ జంషీద్, షేక్ బాబు, నయీమ్, ఆలీమ్, ఇందాద్, మురళి,యస్దానిబాషా, ఖాజా రహమతుల్లా , టైలర్లు భారీగా హాజరయ్యారు.

## శిష్యా లో ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన



**నెల్లూరు,ఫిబ్రవరి28 ప్రభాతవార్త-విద్య :** నగరంలోని స్థానిక ఏకే నగర్‌లోని శిష్యా ఇంగ్లీషుమీడియం పాఠశాలలో బుధవారం వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఉపకరిసా_యని, భవిష్యత్‌లో ఇటువంటి కార్యక్రమాలను అనేకం నిర్వహించనున్నామన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు అందరికి విశేషంగా ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దళితుడిపై దాడి చేయడం సోమిరెడ్డి దుర్మార్గపు చర్య



**ముత్తుకూరు,ఫిబ్రవరి28,ప్రభాతవార్త :** ప్రజాక్షేత్రంలో సమస్యలను తెలుసుకుని పరిష్కరించాల్సి ఉన్న వ్యక్తి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి దళితుడిపై దాడిచేయడం దుర్మార్గమైన చర్యని దీన్ని ముక్తకంఠంగా ఖండిస్తున్నామని మాజీడిప్యూటీసీ నెల్లూరు శివప్రసాద్ అన్నారు.బుధవారం మండల వైసీపీ పార్టీ కార్యాలయంలో దళిత నాయకులతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనుబోలు మండలం కట్టుపల్లి గ్రామానికి చెందిన వెంకటయ్య వైసీపీ దళిత కార్యకర్తపై టిడిపి కార్యకర్తలతో దాడిచేయించడం సోమిరెడ్డి ఎంతవరకు సమంజసమన్నారు.4సార్లు ఓడిపోయిన వ్యక్తి ప్రజలను మభ్యపెట్టి మరళా ప్రజాక్షేత్రంలోకి వస్తున్నారన్నారు.ప్రజలను రెచ్చగొట్టి తప్పుడు కేసులు బనాయించేందుకు సోమిరెడ్డి సిద్ధంగా ఉన్నారన్నారు.వెంకటయ్య ఇంటివద్ద ఫ్లెక్సీలు కట్టవద్దని చెబిదే ఆయనపై దాడిచేయడం ఏమిటని ప్రశ్నించారు.అనంతరం పాముల సీనయ్య మాట్లాడుతూ దళితులంటే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి చిన్నచూపని,దళితులపై దాడి చేపించడం,ఆ స్థాయి వ్యక్తి ఇలాచేయడం సమంజసం కాదన్నారు.మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి హ్యాట్రిక్ విజయం మరళా హ్యాటిక్ విజయం సాధిస్తా రన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణపట్నం గండవరం సుగుణ,ఉపసర్పంచ్ రాగాల వెంకటేశ్వర్లు, తాళ్లపూడి ఉపసర్పంచ్ గోపాల్,రాజా,హరికృష్ణ,రితేష్,హర్ష,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సోమిరెడ్డిపై దుష్పచారాన్ని మానుకోవాలి



**ముత్తుకూరు,ఫిబ్రవరి28,ప్రభాతవార్త :** వైసీపీ నాయకులు,కార్యకర్తలు ప్రజాక్షేత్రంలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ప్రచారం చేస్తుంటే నాయకులు,కార్యకర్తలపై దాడులు చేసి కేసులు పెడుతున్నారని ఇది మంచి పద్దతి కాదని తెలుగుదేశం యువనాయకుడు తిరుమలశెట్టి సతీష్ అన్నారు.ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ మాపై బురద చల్లేందుకు వైసీపీ కుయుక్తులు పొందుతుందని టిడిపి మళ్లీ అదికారంలోకి రావడం తధ్యమని,సర్వేపల్లి మళ్లీ సోమిరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తారని అన్నారు.అక్రమాలు ఎక్కువగా జరుగుతున్నాయని చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఆలిముత్తు,మాజీ ఎంపీపీ దీనయ్య,ఆలిముత్తు,శివప్రసాద్,నాగరాజు,షబ్బీర్,సురేష్,నరేంద్ర,మురళితదితరులు పాల్గొన్నారు.

## గండిపాలెం స్కూల్లో సైన్స్ ఎగ్జిబీషన్



**ఉదయగిరి,ఫిబ్రవరి28,ప్రభాతవార్త :** జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా గండిపాలెం పాఠశాలను కమిటీ మెంబర్ రియాజ్ సందర్శించారు.ఈ సందర్భంగా కమిటీ మెంబర్ విద్యార్దులు తయారు చేసిన సైన్స్‌కు సంబంధించిన నమూనాలను పరిశీలిస్తూ విజ్ఞానానికి సంబంధించిన నమూఆలను తయారుచేసిన విద్యార్థులను వారికి సహకరించిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు.తదుపరి మధ్యాహ్న భోజనం పరిశీలిస్తూ ప్రతిరోజూ మెనూ ప్రకారం రుచి సుచికరంగా భోజనాలు తయారు చేయాలని నిర్వహకులకు సూచించారు.జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పాఠశాల సైన్స్ ప్రదర్శనలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి పాఠశాల ఉపాధ్యాయులు సర్టిఫికెట్లను తయారు చేయించి ఉపాధ్యాయుల చేతులమీదుగా ప్రతి విద్యార్థికి ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మేకపాటి రాక నేడే

**వింజమూరు,ఫిబ్రవరి28,ప్రభాతవార్త :** ఉదయగిరి నియోజకవర్గ వైఎస్‌ఆర్‌సిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి గురువారం వింజమూరు వస్తారని మండల వైసిపి కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. వింజమూరులోని ఎస్‌వి కన్వెన్షన్ హాల్లో నియోజకవర్గంలోని పేదలందరికి ఉదయం 10గంటలకు ఇళ్ళపట్టా_ల పంపిణీ కార్యక్రమానికి ఆయన హాజరవుతారన్నారు. కావున నియోజకవర్గంలోని జడ్పీటిసి లు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు , నాయకులు, కార్యకర్తలు, సోషల్‌మీడియా ప్రతినిధులు హాజరు కావాలని ఆయన కోరారు.

## ఐఎఎస్ పాఠశాల ఆవరణలో సైన్స్ ఎగ్జిబిషన్



**కావలి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కావలి పట్టణ ఐఎఎస్ పాఠశాల ఆవరణలో బుధవారం సైన్స్ ఎగ్జిబిషన్ జరిగింది. ఈ ఎగ్జిబిషన్‌లో విద్యార్థులు 80 ప్రదర్శనలు ప్రదర్శించారు. పాఠశాల కరస్పాండెంట్ యం.వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో సైన్స్ టీచర్స్ సహాయ సహకారాలతో విద్యార్థులతో ఎగ్జిబిషన్ కిక్కిరిసిపోయింది.

## నేటి బుల్లి శాస్త్రవేత్తలే - రేపటి భావి తరాల శాస్త్రవేత్తలు



**వింజమూరు ,ఫిబ్రవరి28,ప్రభాతవార్త :** పాఠశాలలో చదివే విద్యార్థుల ప్రతిభ, సృజనాత్మకత భవిష్యత్తు శాస్త్రవేత్తలుగా ఎదిగేందుకు సైన్స్ ప్రయోగాలు ఉపయోగపడతాయని నేటి బుల్లి శాస్త్రవేత్తలే భవిష్యత్ భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఇన్‌ఫాంట్ జీసెస్ కరస్పాండెంట్ ఎస్.ఐజాక్ పేర్కొన్నారు. బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో పలు అంశాలపై ప్రదర్శనలు నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులు పలు రకాల అంశాలకు చెందిన ప్రాజెక్టులను ప్రదర్శించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బసవాచార్యులు పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు పాఠశాల స్థాయిలో సైన్స్ ప్రదర్శన నిర్వహించడంతో విద్యార్థులు ప్రేరేపితమై పలు సైన్స్ ప్రయోగాల వైపు మరళడంతోపాటు భవిష్యత్తులో నూతన ఆవిష్కరణలు చేపట్టేందుకు వీలుంటుందన్నారు. సైన్స్ పరికరాలను ఉపయోగించి పాఠాలు బోధించడం వలన విద్యార్థుల్లో ఆసక్తి పెరుగుతుందన్నారు. మానవుడు తన విజ్ఞానాన్ని సరైన మార్గంలో వినియోగించి సృష్టి ఔన్నత్యానికి పాటుపడాలే కాని సృష్టి వినాశనానికి చూడరాదన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరు తమ విజ్ఞానాన్ని సన్మార్గంలో పయనించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రవి పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం



**వింజమూరు,ఫిబ్రవరి28,ప్రభాతవార్త :** వింజమూరులోని రవిపాఠశాలలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు జి.శ్రీనివాసులు, మహేష్‌లు విద్యార్థులు తయారు చేసిన వివిధ సైన్స్ ప్రాజెక్టులను పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నాగలి నుంచి హరిత విప్లవం వరకు, చక్రం నుండి విమానం వరకు , నిప్పునుంచి అణుబాంబ్ దాకా , నాటకాల నుంచి త్రిడి సినిమాల వరకు , బ్లాక్ అండ్ వైట్ టివి లనుండి ఎల్‌సిడి, ఎల్‌ఇడిల దాకా, ఉత్తరాల నుండి సెల్‌ఫోన్ ల వరకు ప్రపంచం అత్యున్నత దిశగా అడుగులు వేసేందుకు నూతన వైజ్ఞానికి ఆవిష్కరణలే అన్నారు. నేడు మానవుని జీవన పయనం సుఖమయంగా మారిందన్నారు మనిషి చంద్రలోకాన్ని జయించి ఇలను ఇంద్రలోక ంగామార్చి ప్రపంచాన్ని అరచేతిలో బంధించాడన్నారు. వీటన్నింటికి కారణం ప్రముఖ శాస్త్రవేత్త సర్ సివిరామన్ 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్‌ను కనుగొనడంతో సైన్స్ సాంకేతికత రూపొందిందన్నారు. ప్రతి విద్యార్థి సర్ రామన్‌ను ఆదర్శంగా తీసుకొని వైజ్ఞ విజ్ఞాన రంగంలో రాణించాలన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వివేకానంద పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం



**వింజమూరు,ఫిబ్రవరి28,ప్రభాతవార్త :** వింజమూరులోని శ్రీవివేకానంద పాఠశాలలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా వేడుకలను పాఠశాల ప్రిన్స్‌పాల్ మద్దూరు గోపాల్‌రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు సైన్స్ డే ఎందుకు నిర్వహిస్తారో , దాని ప్రాముఖ్యతను తెలిపారు. సర్ సివిరామన్ చేసిన ప్రయోగాలను విద్యార్థులకు వివరించి ఆయన మేధస్సును కొనియాడారు. సివిరామన్ విజ్ఞాన కెరటమని, ఆయన కనిపెట్టిన రామన్ ఎఫెక్ట్ నేటి రోజుల్లో అనేకరంగాల్లో ఉపయో గించుకుంటున్నారన్నారు. విజ్ఞాన శాస్త్ర అభివృద్ధి మానవ సుఖ సంతోషాలకు ఉపయోగపడాలన్నారు. విద్యార్థులు శాస్త్రీయ దృక్పదంతో ఉండాలన్నారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు , వెంగ య్య, భౌతిక, రసాయనశాస్త్ర ఉపాధ్యాయులు షేక్‌మున్వర్, పెంచలరావ్, టి.కోటేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్థికాభివృద్ధికి పాటుపడుతా



**నెల్లూరు ఫిబ్రవరి 28, ప్రభాతవార్త-వైద్యం :** టీడీపీ అధికారంలోకి రాగానే స్కిల్‌డెవలప్‌మెంట్ చేసి అందరి ఆర్థికాభివృద్ధికి పాటుపడుతానని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ తెలిపాడు. బుధవారం నగరంలోని 16, 49వ డివిజన్లలో బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో నారాయణ పాల్గొని, ఇంటింటికి తిరుగుతూ టీడీపీ చేసిన అభివృద్ధి కార్యక్రమాల కరపత్రాలను పంపిణీ చేసి, రానున్న ఎన్నికల్లో నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మీకు ఓటు వేయకుండా తప్పుచేశామని, ఈసారి మాఓటు మీకే వేసి మిమ్మల్ని గెలిపించుకుంటామని చెప్పడం నాకు ఎంతో ఆనందాన్ని ఇస్తోందన్నాడు. నగరంలో ఏ డివిజనుకి వెళ్ళినా నన్ను ఎంతో ఆదరంగా స్వాగతిస్తున్నారన్నాడు. 2024లో గతంలో జరిగిన తప్పుని చేయబోమని ప్రజలు చెపుతున్నారన్నాడు. అధికారంలోకి రాగానే టిడ్కో ఇళ్ళను అందిస్తానని ఆయన హామీఇచ్చాడు. అభివృద్ధి జరగాలంటే చంద్రబాబుతోనే సాధ్యం అవుతుందన్నాడు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉప్పలపాడు కు మంత్రి కాకాణి రాక నేడే

**అనంతసాగరం ,ఫిబ్రవరి28,ప్రభాతవార్త :** మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో నూతనంగా నిర్మితమైన రైతు భరోసాకేంద్రాన్ని గ్రామ సచివాలయం, హెల్త్ క్లినిక్‌లను ప్రారంభించేందుకు వ్యవసాయ శాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి , ఆత్మకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిలు గురువారం హాజరవుతారని వైసిపి సీనియర్ నాయకులు ఊరిబిండి ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్ ఊరిబిండి ప్రశాంతిలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి లు మండల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. ఈసందర్భంగా వారికి ధన్యవాదాలు తెలిపారు.

## దళిత ద్రోహి సోమిరెడ్డి



**వెంకటాచలం పిబ్రవరి 28 ప్రభాతవార్త :** ప్రశాంతమైన గ్రామంలో సోమిరెడ్డి అడుగుపెట్టి టిడిపి నాయకులను రెచ్చగోట్టి దళితులపై దాడి చేయించడం సోమిరెడ్డి నైజంని జిల్లా వైసిపి ఉపాద్యాక్షులు మందల వెంకటశేషయ్య ఆరోపించారు.వెంకటాచలంలో బుదవారం వైసిపి కార్యలయంలో విలేకర్ల సమావేశము ఏర్పాటు చేసి మాట్లడారు. తమ ఇంటి ముందు ప్లెక్సీలు కట్టవద్దన్ని గ్రామానికి చెందిన వైసిపి సానుభూతి పరుడు బల్లి వెంకటయ్య కోరిన టిడిపి నాయకులు పట్టించుకోకుండా ప్లెక్సీలు ఏర్పాటు చేశారు..వెంకటయ్య ప్లెక్సీలను తోలిగించడంతో దానిని మనస్సులో పెట్టుకోని టిడిపి నాయకులను సోమిరెడ్డి దగ్గర ఉండి రెచ్చగోట్టి దళిత నాయకుడు బల్లి వెంకటయ్యపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.అంతటితో అగకుండా సర్పంచ్ ఇంటిలో వెంకటయ్య తలదాచుకున్న వెంబడించి వెంకటయ్యను తీవ్రంగా దాడి చేయించడంపై దళిత ద్రోహిగా సోమిరెడ్డి నిలిచరన్నారు. గ్రామంలో సోమిరెడ్డి ముందు గోడవలు జరుగుతున్న సర్ది చెప్పలిసిందిపోయిపై సోమిరెడ్డి టిడిపి నాయకులను ఉసిగోల్పడం దారుణమన్నారు. దాడికి పాల్పడిన వ్యక్తులు మళ్ళీ స్టేషన్‌కు వెళ్లి తమపై దాడి చేశారని సోమిరెడ్డి దగ్గర ఉండి కేసులు నమోదు చేయించరన్నారు.ఇలాంటి హేమమైన చర్యకు పాల్పడుతున్న సోమిరెడ్డికి ప్రజలు తగిన గుణపాఠం తప్పదన్నారు.దళిత నాయకుడు బల్లి వెంకటయ్యకు న్యాయం జరిగే వరకు వైపిపి పార్టీ అండగా ఉంటామన్నారు.ఈకార్యక్రములో ఎస్సీ నాయకులు నరసయ్య,సురేష్, గోపాల్ తదితరులు పాల్గోన్నారు.

## నారాయణపురం స్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవం



**బుచ్చి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** నారాయణపురం (దక్షణమిట్ట) పాఠశాలలో డాక్టర్ చీదరాల చెన్నయ్య ఆద్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ అవార్డు గ్రహీతీ చెన్నయ్య మాట్లాడుతు మనిషిని చీకటి నుండి వెలుగులోకి నడిపించే సాధనమే సైన్స్ అని అన్నారు. చంద్రశేఖర్,వెంకటరామన్,భారతదేశ ప్రఖ్యాత బౌతిక శాస్త్రవేత్త కనుగొన్నదే రామన్ ఎఫెక్ట్ పారదర్శక పదార్ధం గుండా కాంతి ప్రయానించినప్పుడు అది చెల్లాచెదరుగా ఉంటుందని అన్నారు.ఇది తరంగ దైర్ఘము మరియు శక్తిలో మార్పులకు దారి తీస్తుందని అన్నారు.దీనినే రామన్ ఎఫెక్ట్ అని అంటారని ఆయన తెలిపారు.1928 ఫిబ్రవరి 28న సి.వి రామన్ ,రామన్ ఎఫెక్ట్ కనుగొన్నారు. ఆయన బౌతిక శాస్త్రంలో చేసిన కృషికి 1930లో నోబెల్ అవార్డు లభించందని అన్నారు. విద్యార్ధులలో సృజనాత్మకతను వెలికి తీసేందుకు సైన్స్ పేర్ ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు.ఈ సందర్బంగా సి.వి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో టీచర్ కల్పన, గ్రామస్తులు మిండాబాబు, రాగయ్య, శ్రీరాములయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోండి




**బిట్రగుంట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** మండలంలో వేసవి తీవ్రత దృష్ట్యా తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎంపిటిసి సభ్యులు డిమాండ్ చేశారు. బోగోలు మండల పరిషత్ సర్యసభ్య సమావేశం బుధవారం ఎంపిపి మేకల సుజాత అధ్యక్షతన సమావేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా పలు గ్రామాలలో ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు తాగునీటికి ఎదురవుతున్న ఇబ్బందులను సభ దృష్టి తెచ్చారు.దీనిపై ఎంపిపి సభ్యుల వాదనతో ఏకీభవిస్తూ వేసవిలో తాగునీటి, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. నాగులవరం సొసైటీ అధ్యక్షులు సుంకే మాల్యాద్రినాయుడు మాట్లాడుతూ రైతులందరు తమ పండించిన ధాన్యాన్ని ఆర్‌బికెల ద్వారా గిట్టుబడి ధర పొందాలని దీనికి సభ్యులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, ఎండివో జమీవుల్లా, కార్యాలయ సూపరింటెండెంట్ రేవూరు గోవిందరావులు పాల్గొన్నారు.

## సంగం హైస్కూల్‌లో సైన్స్ ఎగ్జిబిషన్



**సంగం ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** సంగం మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవం నిర్వహించారు. సంగం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్బంగా విద్యార్థులు చేసిన సైన్స్ ప్రయోగాలను నెల్లూరు రామచంద్రారెడ్డి ప్రజా వైద్యశాల ప్రముఖ వైద్యులు ఎం.వి రమణయ్య పరిశీలించారు. విద్యార్థుల చేసిన ప్రయోగాలను పరిశీలించిన ఆయన విద్యార్థులను అభినందించారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పల్స్‌పోలియో విజయవంతం చేయండి



**సీతారామపురం ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** పల్స్ పోలియో కార్యక్రమం వచ్చే నెల 3 వ తేదిన మండలంలో నిర్వహించాల్సిన సందర్బంగా మంగళవారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో మండలంలోని ఉపాధ్యాయులు,వాలింటర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు ఆశావర్కర్లు ఆరోగ్య కేంద్రం సిబ్బందికి పల్స్ పోలియో నిర్వహణపై మండల అధికారులు అవగాహన కల్పించారు.అప్పుడే పుట్టిన బిడ్డ వయస్సు నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలకు వచ్చే నెల 3 వ తేదిన జరుగుపల్స్ పోలియో కార్యక్రమంలో పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. అదే విధంగా 4 మరియు 5 వతేదిలలో ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేయించుకోని పిల్లలు ఉంటే వారికి పోలియో చుక్కలు వేయాలన్నారు. మండలంలో 5 సంవత్సరాల లోపు పిల్లలు 19 వందల 32 మంది టార్గెట్ ఉన్నారని అందరికి పోలియో చుక్కలు వేయాలన్నారు.మండలంలో గ్రామాల వారిగా 38 బూత్‌లు బస్టాండ్ నందు ఒక బూత్ మొబైల్ బూత్ ఏర్పాటు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ అబ్దుల్‌కలాం ఆజాద్, మెడికల్ ఆఫీసర్ స్వప్న,ఎంఇఒ మస్తాన్‌వలి, ఎంపిహెచ్‌ఇఒ మజీద్, రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞానశాస్త్రం... వికసిత భారతం



**బుచ్చి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :**విజ్ఞాన శాస్త్రంతో వికసిత్ భారత్ సాధ్యమని బుచ్చిరెడ్డిపాళెం మండల విద్యాశాఖ అధికారులు ఎం.దిలీప్ కుమార్,పి.విరత్నం అన్నారు.బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో బుధవారం జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రామన్ ఎఫెక్ట్ ఆవిష్కర్త సివిరామన్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతు మానవుని జీవన ప్రమాణాలు మెరుగు పరచడంలో విజ్ఞానశాస్త్రం పాత్ర ఎనలేనిదని అన్నారు. అంరిక్ష చరిత్రలో మైలురాయిగా నిలిచిపోయిన మంగళయాన్,చంద్రయాన్‌తో చరిత్రసృష్టించామన్నారు. 2025లో గగన్‌యాన్ ప్రయోగంతో భారతదేశం ప్రపంచ దేశాలకు దిక్సూచి అవుతుందని అన్నారు. రామచంద్రాపురం ప్రాధమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులురెడ్డి ఆద్వర్యంలో జీవశాస్త్ర ఉపాధ్యాయులు బ్రహ్మారెడ్డి పర్యవేక్షణలో విజ్ఞానశాస్త్రదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్ని అలరించాయి. ఈకార్యక్రమంలో జిల్లా రిసోర్స్ గ్రూప్ సభ్యులు గండికోట సుధీర్‌కుమార్, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు టి.శ్రీనివాసన్,భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు కనకదుర్గ,జ్యోతి, స్వరూప, ప్రసన్నలక్ష్మి, రమాదేవి, సుబ్బరత్నమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## టైలర్స్ అసోసియేషన్‌కు బియంఆర్ 50 వేల రూపాయలు సహాయం



**కావలి రూరల్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** కావలి టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కావలి ఎవిఎస్ కళ్యాణమండపంలో బుధవారం జరిగిన టైలర్స్ దినోత్సవంలో రాజ్యసభ సభ్యులు, కావలి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీద మస్తాన్‌రావు ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది కూడా 50 వేల రూపాయలు అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ నగదును కావలి మాజీ మున్సిపల్ చైర్మన్ నగళ్ళ శ్రీనివాస కిరణ్ చేతుల మీదుగా టైలర్స్ అసోసియేషన్ బాధ్యులకు అందజేశారు.ఈ సందర్బంగా నగళ్ళ శ్రీనివాసకిరణ్ మాట్లాడు తూ రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు టైలర్స్‌కు ఎల్లవేళలా అండగా వుంటారన్నారు. ఆయన కొన్ని ముఖ్యమైన సొంత పనులు వల్ల ఈ కార్యక్రమానికి రాలేకపోయారని తెలిపారు. టైలర్స్‌కు టైలర్స్‌డే శుభా కాంక్షలు తెలియజేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు యం.రమేష్, సెక్రట రీ ఎస్.కె.రెహ్మాన్, ట్రజరర్ పి.వేణు, ఎస్.కె.జమీర్, బియంఆర్ వ్యక్తిగత సహాయకులు పి.సుధాకర్, ఎస్.కె. ఖాదర్‌బాషా,రావులకొల్లు బాలకృష్ణ,జన్ని,రవితేజ, గోళ్ళ మురళి, టైలర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## అల్లూరు శ్రీధర్ మృతదేహానికి నివాళులర్పించిన కాటంరెడ్డి



**కావలి రూరల్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** కావలి రూరల్ చౌదరిపాళెం గ్రామానికి చెందిన అల్లూరు శ్రీధర్ స్వర్గస్తులైనారు. ఆయన మృతదేహాన్ని బుధవారం మాజీ శాసనసభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. శ్రీధర్ మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసు కున్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## 1వ తరగతి ఉచిత ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**ఉలవపాడు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** మండలంలోని ప్రైవేటు, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరంలో 1వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖాధికారులు ప్రసాద్‌రావు, రమణయ్య బుధవారం తెలిపారు. ఆంప్రదేశ్ విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేటు, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో 25 శాతం సీట్లు దారిద్ర్య రేఖకు దిగువనున్న ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ అనాధలు విభిన్న ప్రతిభావంతులు(దివ్యాంగులు), హెచ్‌ఐవీ బాధిత పిల్లలకు కేటాయించబడ్డాయని, తమ సమీప పాఠశాలలో చేరాలంటే విద్యార్థుల ఆధార్, కులం, ఆదాయ ధృవీకరణ, రేషన్ కార్డు ఫొటోలతో మీ పరిధిలో ఉన్న సచివాలయం లేదా నెంట్ సెంటర్లలో మార్చి 14వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాల కోసం మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## గెలిచేది నారాయణే



**నెల్లూరు ఫిబ్రవరి 28, ప్రభాతవార్త-వైద్యం :** రానున్న ఎన్నికల్లో నగర నియోజకవర్గ శాసనసభ్యుడిగా పొంగూరు నారాయణ గెలవడం ఖాయమని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి కూమార్తె పొంగూరు సింధూర తెలిపారు. బుధవారం నగరంలోని 45, 47 డివిజన్లలో బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో పర్యటిస్తూ గతంలో టీడీపీ హయాంలో నగరాన్ని నారాయణ చేసిన అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని, రానున్న ఎన్నికల్లో నారాయణని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏ ప్రాంతానికి పోయినా ఈసారి గెలిచేది నారాయణేనని ప్రజలు చెపుతుండడం తనకు ఎంతో సంతోషాన్నిస్తోందన్నారు. నిరుపేదలందరికి ఇళ్ళు రావాలంటే టీడీపీ అధికారంలోకి రావాలని, వైసీపీని ఇంటికి పంపించాలన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత నగరం ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఇకనైనా వైసీపీని గద్దెదించకపోతే రాష్ట్రం అంధకారంలోకి వెళుతుందని సింధూరు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ల ఇన్‌చార్జులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ బకాయిలు రాబట్టాలి



**నెల్లూరు ఫిబ్రవరి 28, ప్రభాతవార్త-వైద్యం :** నెల్లూరుజిల్లాలోని అన్ని పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల అయ్యాయని, ప్రతిఒక్క సెక్షన్ అధికారి పంచాయతీ కార్యదర్శిని కలిసి విద్యుత్‌బకాయిలను రాబట్టాలని జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీరు వి విజయన్ ఆదేశించాడు. బుధవారం నగరంలోని విద్యుత్‌భవన్‌లో విద్యుత్‌బకాయిలను వసూళ్ళ సెక్షన్ అధికారులతో సమావేశం విజయన్ సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆర్థిక సంఘం నిధులు విడుదల అయ్యాయని ఎవరు అలసత్వం వహించకుండా వెంటనే పంచాయతీ కార్యదర్శి వద్ద నుంచి పంచాయతీలకి చెందిన విద్యుత్ బకాయిలను వసూలు చేయాలన్నాడు.

## టిడబ్ల్యూడబ్ల్యూప భవన ఏర్పాటుకి కృషి



**నెల్లూరు ఫిబ్రవరి 28, ప్రభాతవార్త-వైద్యం :** టైలరింగ్ వర్కర్స్ వేల్ఫేర్ అసోసియేషన్ భవన నిర్మాణ ఏర్పాటుకు నాశాయశక్తులా కృషిచేస్తానని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ, జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్‌లు తెలిపారు. బుధవారం నగరంలోని ఆర్టీసీ సమీపంలో ఉన్న రోటరీక్లబ్‌లో నెల్లూరుజిల్లా టైలరింగ్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టైలర్స్‌డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా నారాయణ, అజీజ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్కిల్‌డెవలప్‌మెంట్ చేయడం ఒక్క మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకే సాధ్యం అవుతుందన్నారు. రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వస్తుందని, రాగానే స్కిల్‌డెవలప్‌మెంటు చేసి అందరిని ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పాటుని అందిస్తామన్నారు. ఎప్పుడూ టీడీపీ నేతలు తొందరపడి మాటచెప్పరని, మాట చెపితే దానికి కట్టుబడి ఉంటామన్నారు. టీడీపీ హయాంలోనే బీసీ, కాపు భవనాలను ఏర్పాటుచేయడం జరిగిందని వారు గుర్తుచేశారు.

## వంగవీటిని రాధాను కలిసిన వంగవీటి రంగా విగ్రహ కమిటీ సభ్యులు



**కావలి రూరల్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:**స్వర్గీయ వంగవీటి మోహన్‌రంగా తనయుడు, మాజీ శాసనసభ్యులు వంగవీటి రాధాను విజయవాడలోని ఆయన కార్యాలయంలో కావలి వంగవీటి మోహన్‌రంగా విగ్రహ కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. కావలి పట్టణంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న వంగవీటి రంగా విగ్రహా ఏర్పాట్లను రాధా అడిగి తెలుసుకున్నారు. గతంలో కావలికి విచ్చేసిన వంగవీటి రత్నకుమారి పర్యటన విశేషాలను కూడా గుర్తు చేసుకున్నారు. అనంతరం కావలిలో రాజకీయ పరిస్థితుల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వంగవీటి రంగా విగ్రహ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పంట చేతికొచ్చే దశలో ఏడుగంటల విద్యుత్ అన్యాయం



**జలదంకి,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:**వర్షాభావం పిరస్థితుల్లో పూర్తిగ బోర్లు బావులమీద ఆదారపడి పైర్లు వేసిన రైతాంగానికి వ్యవసాయ విద్యుత్ 9గంటలనుంచి 7గంటలకు కుదింపు తీవ్ర కష్టాలను తెచ్చిపెట్టింది.ఇది అన్యాయమైన చర్య వెంటనే తొమ్మిది గంటల కరంటు సరఫరాచేసికర్షకులను ఆదుకోవాలని ఎపి రైతుసంఘ నేత రావి మాల్యాద్రి డిమాండ్‌చేశారు. ట్రాన్స్‌కో ఇన్‌చార్జ్ ఎఇ క్రిష్ణకిషోర్‌ను బుదవారం రైతుసంఘనేతలు విద్యుత్ ఉపకేంద్రం వద్ద కలశారు.ఈసందర్బంగ రైతల కడగండ్లను వివరించారు. వినతి పత్రం అందజేశారు.చెరువులలో నీరులేవుఆదుకుంటాయనుకున్న సోమశిల జలాలు ఎండమావిని ఎండమావిని తలపిస్తున్నాయని ఈదశలో నోటికాడకొచ్చిన పంటను కాపాడుకు నేందుకు రైతులు అష్టకష్టాలు పడుతున్నారని అన్నారు.కరంటు సరఫరా ఇలానేవుంటే అర్ధపంటకూడా చేతికందక నష్టాలపాలౌతారని తెలిపారు.కావునసమస్య జఠిలం కాకమునుపే ఉన్నతాదికారుల దృష్టికి తీసుకుపోయి రైతలను ఆదుకునేందుకు 9గంటల విద్యుత్‌ను అందించే చర్యలు తీసుకొని ఆదుకోవాలని వారు కోరారు .ఈ కార్యక్రమంలో రైతులు కమతం కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆయుర్వేద వైద్యసేవలు సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు,ఫిబ్రవరి28 ప్రభాతవార్త :** ప్రాచీన కాలం నుంచి ఎన్నో రుగ్మతలను, రోగాలను నయం చేసే మందులు కేవలం ఆయుర్వేదంలోనే ఉన్నాయని, వీటిని ప్రజలు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని ఆయుర్వేదిక్ వైద్యులు గంగాధర్ అన్నారు. కోవూరులోని ఆయుర్వేదిక్ వైద్యశాలలో బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఆయుర్వేదంలో అనేక దీర్ఘకాలిక రోగాలను నయం చేసే సరైన చికిత్స , మందులు ఉన్నాయన్నారు. ఇటీవల కరోనా సమయంలో కూడా ఆయుర్వేద మందుల ద్వారా వారికి నయం కావడమే కాకుండా వారిలో రోగ నిరోధకశక్తిని ఘనసీయంగా పెంపుదల చేసేందుకు ఈ ఆయుర్వేద మందులు ఎంతగానో ఉపయోగపడ్డాయన్నారు. తమ ఆస్పత్రిలో ఏయే రోగాలకు సంబంధించిన రోగులు వస్తున్నారు.. వారికి కావాల్సిన మందులను అంచనా వేసి ప్రభుత్వానికి పంపడంతో అక్కడి నుంచి ఎన్నో రకాల మందులు రావడం జరిగిందని, మధుమేహం, క్యాన్సర్ వంటి రోగాలను కూడా ఆయుర్వేదంలో మంచి మందులు ఉన్నాయని, వీటిని వారు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు.

## జగనన్న గోరుముద్దను సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు,ఫిబ్రవరి28 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం జగనన్న గోరుముద్ద పథకం ద్వారా అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో-2 వై. చెంచులక్ష్మమ్మ అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు పంచాయతీ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం మధ్యాహ్న భోజన పథకాన్ని నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏజెన్సీలకు కూడా విద్యార్థులకు ప్రభుత్వం రూపొందించిన మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారం అందజేసేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలు పాఠశాలల్లో రికార్డులు పరిశీలించి నాడు-నేడు జరుగుతున్న పాఠశాలల్లో పనులను మరింత వేగవంతం చేయాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

## టీడీపీలో చేరిన సులేమాన్



**నెల్లూరు ఫిబ్రవరి 28, ప్రభాతవార్త-వైద్యం :** రూరల్ నియోజకవర్గ పరిధిలోని 24, 32వ డివిజన్లకు చెందిన కొలను సుధీర్‌రెడ్డి, సులేమాన్ వారి మిత్రబృందం, బుధవారం నగరంలోని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించాడు. శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ మీకు అండగా నిలబడతామని వాడవాడల నుంచి టీడీపీలో చేరుతున్నారన్నాడు. వైసీపీ పోవాలి సైకిల్ రావాలి ప్రజల్లో బలమైన ఆకాంక్ష ఉందన్నాడు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పఠాన్ సాబిర్‌ఖాన్, శైలేం ప్రబాబు, తోట సునీల్, అఫ్జల్, ఖాదర్‌బాషా, గోపి, నాగూర్, కాలేషా, చెవిరెడ్డి అశోక్‌రెడ్డి, పులి హరికృష్ణయాదవ్, భీమతాటి సుధాకర్, ఎమ్‌డి మీరా, ఎస్‌డి మీరా, పెంచలయ్య, శ్రీకుమార్, సైదుల్లా, మీరాం భాయ్ , సాజిద్, శ్రీనివాసులు, సాదిక్, ఆసిఫ్, సురేష్, నవాజ్, సయ్యద్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మానవ సంక్షేమం కోసం సైన్సు పరిశోధనలు విద్యార్థులు చేపట్టాలి



**కోవూరు ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ పాఠశాల సైన్స దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన సైన్స ప్రదర్శను పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి బుధవారంప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటువంటి సైన్సు ప్రదర్శన వలన విద్యార్థుల్లో దాగివున్ననైపుణ్యాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. సైర్సు మానవాళికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సైన్సు ప్రదర్శనలో విద్యార్థులు చేపటన అనేక అంశాలు జిల్లాస్థాయికి ఎంపికచేసేలా ఉన్నాయన్నారు. మానవుని జీవితంలో సైన్సు పూర్తిగా మిళితమై ఉందన్నారు. విద్యార్థులు మానవ సంక్షేమం కోసం సైన్సు పరిశోదన చేపట్టేలా ప్రేరేపించడమే ఈ సైన్సు దినోత్సవం యొక్క ప్రధాన లక్ష్యమన్నారు. విద్యార్థుల్లో సైన్సు పట్ల ఆసక్తి, కొత్త విషయాలు నేర్చుకోవాల్న తపన ప్రయోగాలుచేసే చొరవ ఉండాలని వాటిని ప్రోత్సహించడమే తమ ప్రధాన ధ్యేయమన్నారు. విద్యార్థులను సృజనాత్మక పంథాలోకి సైన్స దినోత్సవ సంబరాలు ఎంత గానో తోడ్పడుతాయన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు చేపట్టినప్రాజెక్టులు అందర్నీ ఆకట్టుకొంది. . అంతకముందు సి.వి. రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు కె. భారతి, డి. శైలజ, ఈ. రాజేశ్వరి, టి. ఝాన్సీరాణి, తదితరులు ఉన్నారు.

## శాస్త్రీయ దృక్పథం పెంపొందించేది సైన్సు



**కోవూరు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** విద్యార్థుల్లో దాగివున్న అనేక నైపుణ్యాలను పూర్తిస్థాయిలో వెలికితీసేది సైన్సు ప్రయోగాలేనని ప్రధానోపాధ్యాయు అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం జాతీయ స్సైన్స దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా ఆయ మాట్లాడుతూ బాల్యం నుంచి ప్రతి విద్యార్థి నూతన ఆవిష్కరణకు ప్రతి విద్యార్థి తెరతీయాలన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు చేపట్టిన ప్రయోగాల గురించి వారిలో అవగాహన కల్పించాలన్నారు. అంతకముందు సివి రామన్‌చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ఆర్ఎస్ఆర్‌లో జాతీయ సైన్స్ దినోత్సవం



**బిట్రగుంట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త** బోగోలు మండలం కడనూతలలోని ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సైన్స్ పితామహుడు సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వి.ఎన్.రెడ్డి మాట్లాడుతూ 1928 సంవత్సరం ఫిబ్రవరి 28వ తేదిన భారతీయ శాస్త్రవేత్త సర్ సి.వి.రామన్ ఒక వినూత్న విజ్ఞాన శాస్త్ర ప్రయోగ ఫలితాన్ని ప్రపంచానికి అందించారని ఆ రోజు నుంచి జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అటాచ్ చేసిన అటల్ టింకిరింగ్ పాఠశాలలైన పాతబిట్రగుంట, జలదంకి ఉన్నత పాఠశాల, చంద్రశేఖర్‌పురం ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్, ఆర్ఎస్ఆర్ ఇంటర్నేషనల్ స్కూలు గౌరవరంలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రాజెక్టులను కళాశాలలో ప్రదర్శించి ఆ తదనంతరం ఉత్తమ ప్రాజెక్టులకు ఎంపికైన వాటికి నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎవో ఆర్.వి.రమణారెడ్డి, సైన్స్ ఎక్స్‌పో డాక్టర్ సత్యనారాయణరెడ్డి, కన్వీనర్ జగదీష్, పాతబిట్రగుంట, జలదంకి, చంద్రశేఖర్‌పురం, ఆర్ఎస్ఆర్ ఇంటర్నేషనల్ స్కూలు సైన్స్ ఉపాధ్యాయులు, వివిధ విభాగాలధిపతులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## సమ్మె కాలంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి




**కావలి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త** మున్సిపల్ కార్మికుల సమ్మె కాలంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిఐటియు నేతలు, మున్సిపల్ కార్మిక నేతలు డిమాండ్ చేశారు. కావలి మున్సిపల్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.పెంచల నరసయ్య పాల్గొని మాట్లాడారు. మున్సిపల్ కార్మికులు 16 రోజులు డిమాండ్ల కోసం సమ్మె చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చర్చలకు పిలిచి డిమాండ్ల పరిష్కారానికి హామీలు ఇచ్చిందన్నారు. ఆ హామీలను అమలు చేయాలని తాము కోరుతున్నామన్నారు. హామీలకు సంబంధించిన జీవోలు కూడా విడుదల చేయలేదన్నారు. 21 వేలు ఒకేసారి జీతం చెల్లిస్తామని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, మట్టి ఖర్చులు, డైలీ కార్మికులను ఔట్‌సోర్సింగ్‌లో చేర్చడం, సమ్మెకాలం జీతం ఇస్తామని చెప్పడంతో పాటు పండుగ అడ్వాన్స్ వెయ్యి రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. అంతేకాకుండా సంక్షేమ పథకాలు కొనసాగిస్తామని మరికొన్ని డిమాండ్లు పరిష్కరిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. సమ్మెకాలంలో ఇచ్చిన హామీలన్నింటికి వెంటనే జీవోలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేయాలని చూస్తే మరో పోరాటాన్ని కొనసాగించి ప్రభుత్వానికి బుద్ధిచెబుతామని హెచ్చరికలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య, వై.కృష్ణమోహన్, వర్కర్స్ యూనియన్ నాయకులు తురక శీనయ్య, కె.క్రాంతికుమార్, ఒంగోలు రమేష్, శివకోటయ్య, కె.బాబు, మహిళా నాయకులు పల్లెపాటి అనిత, కె.రాజేశ్వరి, లేటిరాజ్యలక్ష్మి, చేవూరు సునీత, గద్దె రాగమ్మ, నారాయణమ్మ, తదితరులు పాల్గొని మాట్లాడారు.

## బ్యాంక్ మేనేజర్‌కు ఘన సన్మానం



**కోవూరు, ఫిబ్రవరి28 ప్రభాతవార్త :** పొదుపు గ్రూపుల అభివృద్ధి పట్ల ప్రత్యేక దృష్టి సారించడమే కాకుండా గ్రూపుల అభివృద్ధికి బ్యాంకు ద్వారా రుణాలు అందించి వారి ఆర్థిక స్థితిని మెరుగు పరచేలా తోడ్పాటు అందిస్తున్న ఎస్‌బీఐ ఏడీబీ మేనేజర్ కె. మధురిమను బుధవారం స్థానిక సంఘమిత్ర కార్యాలయ సమావేశ మందిరంలో సంఘమిత్ర ఏరియా కోఆర్డినేటర్ లలిత పర్యవేక్షణలో పొదుపు గ్రూపు అధ్యక్షులు శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మధురిమ బ్యాంక్ మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టినప్పుడు నుంచి గ్రూపులచ అభివృద్ధి పట్ల ప్రత్యేక చొరవ తీసుకోవడమే కాకుండా వారి ఆర్థిక అభివృద్ధిని పెంపొందించడుకు పెద్దఎత్తున రుణాలు అందిస్తున్నారని, ఇందుకు ఆమెను ప్రత్యేకంగా అభినందించడం జరిగిందన్నారు. మిగతా బ్యాంక్ మేనేజర్లు కూడా మధురిమను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం వెంకటస్వామి, సంఘమిత్ర అధ్యక్షురాలు సుగుణమ్మ, కార్యదర్శి ధనమ్మ, వెలుగు సీసీలు రాంబాబు, వసంత, సౌరీ, పద్మ, తదితరులు ఉన్నారు.

## ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే మేకపాటి





**మర్రిపాడు ,ఫిబ్రవరి28,ప్రభాతవార్త** : నందవరంలోని శ్రీ విశాలాక్షి సమేత శ్రీ విశ్వేశ్వర స్వామిదేవాలయంలో బుధవారం నిర్వహించిన విశేష పూజల్లో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పాల్గొన్నారు. విశ్వేశ్వరస్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట , నవగ్రహ ప్రతిష్ట, జీవధ్వజ, కుంభాభిషేక, నాగప్రతిష్ట కార్యక్రమాలను గత శనివారం నుండి నిర్వహిస్తూ బుధవారం ముగించారు. ఈప్రతిష్టా మహోత్సవాలఅనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి హాజర్పైత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డికి అర్చకులు ఆలయ సాంప్రదాయం ప్రకారం పూర్ణకుంభంతో ఆహ్వానం పలికారు. విశ్వేశ్వరస్వామి దేవాలయంలో స్వామి, అమ్మవార్ల విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో ఎమ్మెల్యే మేకపాటి పాల్గొని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బ్రహ్మశ్రీ వేదమూర్తులైన ఏలూరిపాటి మారుతిశర్మ బ్రహ్మతత్వంలో సురభి బాలగంగాధర్‌శర్మ కల్లూరు రాఘవేంద్ర, కల్లూరు రాంప్రసాద్, కల్లూరురామ చంద్రయ్య శర్మల పర్యవేక్షణలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మేకపాటి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## కత్తిపోట్లకు గురైన వ్యక్తి మృతి

సైదాపురం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త మండల పరిధిలోని గులించర్ల గ్రామంలో కుటుంబం వివాదాల నేపథ్యంలో కత్తిపోటుకు గురైన వ్యక్తి మృతి చెందాడు. వివరాల మేరకు గులించర్ల గ్రామం అరుంధతి వాడకు చెందిన కుంచం ప్రకాష్(40) అనే వ్యక్తిపై అదే గ్రామానికి చెందిన ప్రకాష్ మామ అయిన చాట్ల రమేష్ అనే వ్యక్తి వారి మధ్య ఉన్న కుటుంబం వివాదం నేపథ్యంలో ఈనెల 26వ తేదీన ప్రకాష్‌పై రమేష్ కత్తితో దాడి చేశాడు. దీంతో ప్రకాష్‌కు తీవ్ర గాయాలు అవడంతో చికిత్స నిమిత్తం నెల్లూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విజయ్‌కుమార్ తెలిపారు.

## కామ్రేడ్ రామారావు ఆశయాల సాధన కోసం పోరాడుదాం



**ఉలవపాడు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త** నాయకులు పిలుపు పేదల బ్రతుకు చిరుగులు చూసి పీడితుల పిడికెళ్లలో నుంచి పోరు కెరటమై ఎదిగి వచ్చిన శ్రామిక వర్గ పోరాటయోధుడు ఐఎఫ్టీయు మాజీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కూరపాటి రామారావు ఆశయాల సాధన కోసం పోరాడాలని అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ కే.నాంచార్లు పిలుపునిచ్చారు. బుధవారం ఉలవపాడు మండల కేంద్రంలో అఖిల భారత రైతు- కూలీ సంఘం ఐఎఫ్టీయు ఆధ్వర్యంలో కామ్రేడ్ కే.రామారావు సంతాప సభ నిర్వహించడం జరిగింది. ఈ సంతాప సభలో కామ్రేడ్ రామారావు చిత్రపటానికి కామ్రేడ్ కే.నాంచార్లు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సభకు హాజరైన వారందరూ రెండు నిమిషాలు మౌనం పాటించి అశ్రునివాళులర్పించారు. ఈ సంతాప సభకు హాజరైన వారిని ఉద్దేశించి కామ్రేడ్ కే.నాంచార్లు మాట్లాడుతూ ఐఎఫ్టీయు మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ రామారావు అనారోగ్యంతో ఫిబ్రవరి 19న హైదరాబాద్‌లో మరణించారని, ఆయన మరణం విప్ల ఉద్యమానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వరంగల్ పట్టణంలోని కాశీ బుగ్గలో కామ్రేడ్ రామారావు 1951లో జన్మించారు. వరంగల్‌లోని అజాంజాహి మిల్ కార్మిక యూనియన్ నాయకుడుగా ఎన్నికయ్యాడు. రాజమండ్రి గౌరీ పట్నం ఏరియాలలో క్వారీ కార్మికుల సమస్యల కోసం పోరాడాడు. విజయవాడ నగరంలో ఆటో కార్మికుల సమస్యలపై మిలిటెంట్ పోరాటాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐఎఫ్టీయు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఆర్.మోహన్, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కోశాధికారి చలంచర్ల వెంకటేశ్వర్లు, మండల నాయకులు ఇరుగు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## 43వేల ఇళ్ళని అందిస్తా



**నెల్లూరు ఫిబ్రవరి 28, ప్రభాతవార్త-వైద్యం** టీడీపీ అధికారంలోకి రాగానే నేను 43వేల గృహాలను అందిస్తానని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ హామీఇచ్చాడు. బుధవారం నగరంలోని 4, 47వ డివిజన్లలో బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీలో ప్రతి ఇంటికి తిరుగుతూ టీడీపీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను స్థానికులకు వివరించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీరు మంత్రిగా ఉన్నప్పుడే టిడ్కో ఇళ్లకోసం లక్ష, 25, 50వేల రూపాయలు కట్టామని అయితే ఇప్పటివరకు మాకు ఇవ్వలేదని చెపుతున్నారన్నాడు. వైసీపీ గడచిన ఐదేళ్లలో పేదలకి ఇళ్ళు ఇవ్వకపోవడం దారుణమని నారాయణ అన్నాడు. టీడీపీ హయాంలో నగరంలో 43వేల ఇళ్ళను మంజూరు చేయించడం జరిగిందన్నాడు. నిరుపేదలకి కావాల్సింది కూడు, గూడు, గుడ్డ, నీడ అని తెలిపాడు. అది టీడీపీతోనే సాధ్యమన్నాడు. వైసీపీ ప్రభుత్వం దానిని పూర్తిగా విస్మరించదని ఆరోపించాడు. 2024లో టీడీపీ రావడం ఖాయమన్నాడు. నిరుపేదలందరూ అర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం అండగా నిలిచే విధంగా కృషిచేస్తానని ఆయన అన్నాడు.

## క్రీడలపై వైసీపీ నేతల ఒత్తిళ్ళా



**నెల్లూరు ఫిబ్రవరి 28, ప్రభాతవార్త-వైద్యం** వైసీపీ నేత కుమారుడుని మందలించాడన్న నెపంతో ఆంధ్ర రంజికెప్టెన్సీ బాద్యతల నుంచి హనుమవిహారిని తొలగించి, క్రీడలు కూడా వైసీపీ నేతలకు గురికావడం సరైన పద్ధతి కాదని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్అజీజ్ తెలిపాడు. బుధవారం నగరంలోని 52వ డివిజనులోని అంకమ్మతల్లి వీధిలో అబ్దుల్అజీజ్ బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో ఇంటిం టికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీచేసి నారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రాజకీయ ఒత్తిడికి గురై, వారు అనుసరించిన విధానం సరైదని కాదని క్రికెట్ అభిమానులందరూ వ్యాఖ్యానిస్తున్నారని, వైసీపీ పాలనలో క్రీడా వ్యవస్థను నీరు కారుస్తున్నారని ఆయన ఆరోపించాడు. కేవలం ఎన్నికల్లో లబ్దిపొందడం కోసమే ఆడుదాం ఆంధ్రప్రదేశ్ పేరుతో ప్రచార ఆర్భాటం చేశారని, నాసిరకం క్రీడా వస్తువులు ఇచ్చి అందులోనూ పెద్దఎత్తున అవినీతి చేశారన్నాడు. పెట్టుబడులను పొరుగురాష్ట్రాలకు తరిమివేసి నిరుద్యోగాన్ని పెంచినట్లే క్రీడాకారుడైన విహారిని పొరుగురాష్ట్రానికి వేళ్ళేవిధంగా అనుచిత చర్యలు చేపట్టారని అజీజ్ విమర్శించాడు. హనుమవిహారికి క్షమాపణలు చెప్పి, అతనికి తిరిగి కెప్టెన్సీ ఇచ్చి, రాష్ట్ర క్రీడాభివృద్ధికి తోడ్పడాలని వైసీపీ నేతలకు సూచించాడు. ఈ కార్యక్రమంలో వెంకయ్యయాదవ్, ఇక్బాల్, రియాజ్, పాషామొహిద్దిన్, సుధీర్, చోటు షాహీనా, సుమన్, తేజ తదితరులు పాల్గొన్నారు.

## పీఎం కిసాన్ నిధులు రాష్ట్రానివేనని నిరూపిస్తే లక్ష ఇస్తా



**నెల్లూరు ఫిబ్రవరి 28, ప్రభాతవార్త-వైద్యం** కేంద్ర ప్రభుత్వం, ప్ర ధాని నరేంద్రమోదీ రైతులకు అం దిస్తున్న పీఎం కిసాన్ నిధులు కేంద్ర మే అందిస్తోందని, ఇందులో రాష్ట్రా నికి ఎలాంటి సంబంధంలేదని, అవి రాష్ట్ర నిధులేనని నిరూపిస్తే లక్ష రూ పాయలు ఇస్తానని భారతీయ జనతా పార్టీ యువమోర్చా జిల్లా అధ్యక్షుడు గుత్తా అశోక్‌నాయుడు సవాల్ చేశాడు. బుధవారం నగరంలోని మద్రాసుబస్టాండు వద్ద అశోక్‌నాయుడు ఫ్లెక్సీని ఏర్పాటుచేసి కేంద్ర పథకాలపై వైసీపీ నేతలు చేస్తున్న అసత్యప్రచారాలను తిప్పికొడుతూ, మీకు దమ్ముంటే డిబేట్లకు సిద్ధమాంటు సవాల్ చేశాడు. వైఎస్సార్ రైతుభరోసా పథకం ద్వారా ఒక్కోరైతు కుటుంబానికి పెట్టుబడి కింద రూ.13,500లు ఆర్థికసాయం చేస్తున్నామంటూ చెప్పుకుంటున్న జగన్‌కి దమ్ముంటే అందులో రూ.6వేలు కేంద్రం ప్రభుత్వం, నరేంద్రమోదీ ఇస్తున్నాడని ప్రజలకు తెలియచేసే ధైర్యం లేని సీఎం ఏవరైనా ఉన్నారంటే అది జగనేనని ధ్వజమెత్తాడు. పీఎం కిసాన్ పథకంలో రాష్ట్రం కేవలం రైతులకు రూ.7,500లు మాత్రమే ఇస్తోందని ఆయన గుర్తుచేశాడు, అందులో ఏదైనా అబద్ధం ఉంటే దానిని నిరూపించేందుకు నేను సిద్ధంగా ఉన్నానని ఆయన సవాల్ విసిరాడు. వైసీపీలో దమ్మున్న నేతలు ఏవరైనా ఉంటే అది అబద్ధం అని నిరూపిస్తే వారికి రూ.1లక్ష ఇస్తానని సవాల్ విసిరాడు, బీజేపీ నరేంద్రమోదీ రైతులకోసం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలకు జగన్ తన స్టిక్కర్లు వేసుకుంటూ రైతులు, ప్రజలను మోసం చేస్తున్నాడని విమర్శించాడు. పలువురు బీజేవైఎం నాయకులు ఉన్నారు.

## మేడం క్యూరీని విద్యార్థినులు ఆదర్శంగా తీసుకోవాలి



**కోవూరు, ఫిబ్రవరి28 ప్రభాతవార్త :** నోబెల్ బహుమతి గ్రహీత మేడం క్యూరీని విద్యార్థినులు ఆదర్శంగా తీసుకుని శాస్త్రవేత్తలుగా తయారు కావాలని పచ్చిపాల రామనాథమ్మ ఎడ్యుకేషనల్ ట్రస్టు కార్యదర్శి డాక్టర్ పచ్చిపాల మల్లికార్జున్‌రెడ్డి తెలిపారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ పాఠశాల ప్రాంగణంలో బుధవారం సైన్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల జీవిత చరిత్రలను ప్రతి విద్యార్థిని మననం చేసుకోవడమే కాకుండా పఠన చేయాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. సైన్స్ అనేది మానవ జీవితంతో ముడిపడి ఉందన్నారు. ప్రాథమిక దశ నుంచే ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకుని తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా దానిని సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు. నోబెల్ బహుమతి గ్రహీత సర్ సీవీ రామన్ సైన్స్ పట్ల ఎంతో ఆసక్తి కనబరిచి వినూత్న ప్రయోగాలకు శ్రీకారం చుట్టారన్నారు. అటువంటి మహనీయుల జీవిత గాథలను ప్రతి విద్యార్థి ఆకళింపు చేసుకోవాలన్నారు. సైన్స్ అనేది మానవ జీవితంలో పూర్తిగా మిళితమై ఉందని అది ఎంతో ఉపయోగకరమని ఇటువంటి సైన్స్ ప్రయోగాల వలన విద్యార్థుల్లో దాగి ఉన్న అనేక నైపుణ్యాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ముఖ్యంగా ప్రాథమిక దశ నుంచే ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించే దిశగా ముందుకు సాగాలన్నారు. సర్ సీవీ రామన్ చూపించే బాటలో విద్యార్థులు పయనించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. డాక్టర్ ఎం. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రాథమిక దశ నుంచి ప్రతి విద్యార్థి బాల శాస్త్రవేత్తగా తయారు కావాల్సిన అవసరం ఉందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కంప్యూటర్లు, సెల్‌ఫోన్లు, స్మార్ట్ టీవీలు ఇవన్నీ నూతన సాంకేతికతను అలవరుచుకుని బాహ్య ప్రపంచంలోకి వచ్చాయన్నారు. వీటి పట్ల ఆసక్తి చూపి వాటిని ప్రయోజనకరంగా మనం మలుచుకోవాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. సైన్స్ పట్ల ప్రాథమిక దశ నుంచి అవగాహన చేసుకుని నూతన ప్రయోగాలకు పాఠశాలను వేదికగా మలుచుకోవాలని సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి పలు సూచనలు చేశారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. అంతకముందు సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు.

**- బుల్లి శాస్త్రవేత్తలు వీరే..** పర్యావరణ పరిరక్షణ , తదితర అంశాలపై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుని వాటి రూపకల్పనకు కృషి చేసిన ఐదు మంది విద్యార్థులను ఎంపిక చేసి పచ్చిపాల రామనాథమ్మ ఎడ్యుకేషనల్ ట్రస్టు ద్వారా ఐదు మంది విద్యార్థులకు 15 వేల రూపాయలు ప్రోత్సాహక బహుమతిగా ట్రస్టు కార్యదర్శి డాక్టర్ పచ్చిపాల మల్లికార్జున్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు కె. భారతి, డి. శైలజ, ఈ. రాజేశ్వరి, టి. ఝాన్సీరాణి, తదితరులు ఉన్నారు.

## నగరంలో ఘనంగా టైలర్స్‌డే వేడుకలు



**నెల్లూరు, ఫిబ్రవరి28 ప్రభాతవార్త-విద్య** నెల్లూరుజిల్లా టైలరింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టైలర్స్‌డే వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. తొలుత నగరంలోని స్థానిక ట్రంకురోడ్డు నిర్మలా ఏజన్సీ వద్ద అసోసియేషన్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏనుగుసుందరరామిరెడ్డి కళ్యాణమండపంలో భారీ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, మాజీ మంత్రి, తెలుగుదేశం నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ పొంగూరు నారాయణ, నాయకులు కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్‌డి.మదార్, నగర కార్యదర్శి పి.యానాదయ్యలు మాట్లాడుతు జిల్లావ్యాప్తంగా 99శాతం మంది టైలరింగ్ సోదరులు మైనారిటీలు, ఎస్సీ, ఎస్టీ కెనుకబడిన కులాలకు చెందిన వారాన్నరు. వీరందరూ చాలీ చాలని జీతాలతో ఇబ్బందులు పడుతు దుర్భర జీవితాలను గడుపుతున్నారని పేర్కొన్నారు. పెరిగిన ధరలతో జీవనం మరింత దుర్భరమైందని, కరెంటు బిల్లులు కూడా చెల్లించలేని స్థితిలో ఉన్నార న్నారు. గతంలో తమను ఆదుకునేందుకు వైకాపా ప్రభుత్వం టైలరింగ్ కార్పోరేషన్‌ను ఏర్పాటుచేయటం జరి గిందని, తమ సమస్యలను గుర్తించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. టైలర్స్‌లో ని పేదలకు సంవ త్సరానికి రూ,10వేలు అందింజటం జరిగిందని గుర్తుచేశారు. ఇదే క్రమంలో ప్రభుత్వం 200 యూనిట్ల వరకు కరెంటు బిల్లును మాఫీ చేయ్యాలని వారు కోరారు. గత 35 సంవత్సరాలుగా టైలరింగ్ వృత్తిలో ఉన్నకార్మికులు బిపి, సుగర్, వంటి ఇతర వ్యాదులతో బాదపడుతున్నారని, వారికి ఆదుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో టైలర్స్ ఇనమడుగు, కోవూరు, సిద్దపురం, పడుగుపాడు తరదితర ప్రాంతాల్లో ఉన్నారని వీరందరూ కలసి ఉండేందుకు టైలర్స్ భవనం ఏర్పాటుకు నగర పరిసర ప్రాంతాల్లో 100 అంక ణాల స్థలాన్ని మంజూరు చేయ్యాలని పేర్కొన్నారు. అనంతరం ముఖ్యఅతిధులు మాట్లాడుతు తెలుగుదేశం, జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే టైలర్స్‌ల సమస్యలను పరిష్కారం చేసేందుకు కృషిచేస్తామన్నారు. అలాగే భవన నిర్మానానికి అవసరమైన స్థల సేకరణతోపాటూ నిర్మాణఖర్చులకు కూడా అందిస్తామని హామీ ఇచ్చారు. అసోసియేషన్ సభ్యులు ముఖ్యఅతిధులను పుష్పగుచ్చాలు అందించి శాలు వాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎన్.బాలు, జిల్లా కోశాధికారి ఎస్‌కె. బాబు, నగర ఉపాధ్యక్షులు పి.మురళీ, నగర కోశాధికారి ఎస్‌డి.కమ్రుద్దీన్, సభ్యులు జికె టైలర్ గులాం, రేఖ టైలర్స్ గుణ తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో ఎన్నికల వేడి

**మనుబోలు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త** గ్రామాల్లో 2024 ఎన్నికల వేడి మొదలైంది. ఎన్నికల కోడ్ రాకముందే ప్రధాన పార్టీలు ఎన్నికల కోసం ఎదురు చూస్తున్న సంగతి తెలిసిందే. గ్రామాల్లో ఎక్కడ రచ్చబండల వద్ద, సచివాలయాలు, పంచాయతీ కార్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ ప్రాంతాల్లో ఎన్నికల కోడ్ ఎప్పుడు వస్తుందని, ఎవరు గెలుస్తారు, ఎవరు ఓడుతారనే చర్చలు నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో సర్వేపల్లి నియోజకవర్గానికి ఎక్కడ లేని ప్రాధాన్యత ఉంది. దీనికి కారణం సర్వేపల్లి నియోజకవర్గంలో వైకాపా అభ్యర్థి, రాష్ట్ర వ్యవసాయ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీ అభ్యర్థి, రాష్ట్ర ప్యాలెట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఉండటమే సర్వేపల్లి నియోజకవర్గానికి ఎక్కడ లేని ప్రాముఖ్యత సంతరించుకుంది. వీళ్లిద్దరి మధ్య ఎవరు గెలుస్తారనే చర్చ పల్లెల్లో కొనసాగుతుంది. తెలుగుదేశం అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేరు ఇంకా ఖరారు కాకపోవడం నియోజకవర్గ వ్యాప్తంగా ఉత్కంఠత నెలకొంది. టిక్కెట్ తనకేనంటూ చంద్రమోహన్‌రెడ్డి బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాల్లో ముమ్మరంగా పాల్గొంటున్నారు. పార్టీ నాయకులు కూడా తమ నాయకునికే టిక్కెట్ అంటూ ధీమాగా ఉన్నారు. పొలాలు, రచ్చబండల వల్ల వేరే విషయాల గురించి కాకుండా పూర్తిగా రాజకీయ వ్యవహారాలే నడుస్తున్నాయి. ఈ ప్రయత్నంలో మనుబోలు మండలంలో రెండు పార్టీలకు గట్టి పట్టుఉంది. మార్చి 1 నుండి ఇంటర్ పరీక్షలు, మార్చి 15 నుండి టెన్త్ పరీక్షల నేపథ్యంలో ఎన్నికల కోడ్ జాప్యం జరుగుతుంది. ఏప్రిల్ లోపల ఎన్నికలు పూర్తవుతాయని రాజకీయ పరిశీలకులు చెప్తున్నారు.

## రవీంద్రభారతిలో ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన




**నెల్లూరు, ఫిబ్రవరి28 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక ఫతేఖాన్‌పేటలోని ర వీంద్ర భారతి ఇంగ్లీషుమీడియం పాట శాలలో బుధశారం వైజ్ఞానిక ప్రదర్శనను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా నగరడిఎస్పీ శ్రీనివాసు లురెడ్డి, డికే ప్రిని స్పాల్‌గిరి , వెంకటరా మయ్య,లు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంబించి మాట్లాడారు. ఈ సందర్బంగా విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు అందిరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జోనల్‌ఇన్‌చార్జ్ శ్రీహరి, డీన్ శ్రీనివాసులురెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీధర్‌కుమా ర్, రఘవేంద్రరావు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.